జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 26 ఫిబ్రవరి 2026 పేజీలు : 14




2 లో..



ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలి....ఎస్పి కే నరసింహ

## పాఠశాల విద్యార్థులు
# పరిశుభ్రంగా ఉండాలి...



### - జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్



హాలియా,ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి)

పాఠశాల పరిశుభ్రత విద్యార్థులు శుభ్రం ఉండేలా చూడాల్సిన బాధ్యత పాఠశాల ఉపాధ్యాయులదే అని నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు.హాలియా మున్సిపాలిటీలోని అనుముల మండల పరిషత్ పాఠశాలను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని మూత్రశాలలు శౌచలయాలు మంచినీటి కుళాయిలు తరగతి గదులు పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. తాగునీటి కుళాయిల ద్వారా నీరు రాకపోవడాన్ని గమనించి లీకేజీలను అరికట్టి తాగునీరు నిత్యం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ప్రతిరోజు మూడుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయించాలన్నారు.విద్యార్థుల టాయిలెట్లు చీకటిగా ఉండడంతో కరెంట్ బల్బులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ...మిగతా 2లో

11 లో..



## ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

హుజూర్ నగర్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)

ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం హుజూర్నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద గల ఇందిరమ్మ ఇండ్ల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...మిగతా 2లో

## యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పెండింగ్
# భూ సేకరణ, పునరావాస పనులను త్వరితగతన పూర్తి చేయాలి

2

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో పదవ తరగతి పరీక్షలపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ప్రధానోపాధ్యాయులకు ఉద్దేశించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, అవసరమైతే రాత్రి పగలు కూడా ఎక్కువ మంది పని వారిని తీసుకొని పనులు పూర్తి చేసి ప్రారంభించడానికి సిద్ధపరచాలని బ్లాక్ లో మధ్య గల అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, మొక్కలు నాటడం, పెయింటింగ్ పనులు, స్ట్రీట్ లైట్స్ మొదలైన అన్ని రకముల పెండింగ్ పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసగౌడ్, వైస్ చైర్మన్ మల్లికార్జున్, హౌసింగ్ పిడి సిద్ధార్థ, జిల్లా హార్టికల్చర్ అధికారి నాగయ్య, మిషన్ భగీరథ ఇ.ఇ. కరుణాకర్ రెడ్డి, తాసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పెండింగ్ భూ సేకరణ, పునరావాస పనులను త్వరితగతన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు సంబంధించిన పెండింగ్ భూ సేకరణ మరియు పునరావాస పనులను త్వరితగతన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూసేకరణ పునరావాసం పై నిర్వహించిన సమావేశంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వల్ల భూములు కోల్పోయిన బాధితులకు ఇంకా ఇవ్వవలసిన నష్టపరిహారం, పునరావాస ప్రయోజనాలు ఆలస్యం లేకుండా వెంటనే అందించాలన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిహారం చెల్లింపులు కూడా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, ఆర్‌డఆర్ కాలనీలో మౌలిక వసతులు రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ పూర్తి స్థాయిలో కల్పించాలని చెప్పారు. ప్రాజెక్ట్ పనులు వేగవంతం కావాలంటే భూ సేకరణ, పునరావాస ప్రక్రియ సమర్థవంతంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన అన్ని బెనిఫిట్స్ సమయానికి అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఈ, ఈ, జయరాం రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలి....ఎస్పి కే నరసింహ

**-రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి.**

**-పోలీస్ సామాజిక సేవగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షల శిబిరం.**

**-500 లకు పైగా సద్వినియోగం చేసుకున్న వాహనాల డ్రైవర్లు.**

**-పరీక్షల అనంతరం అవసరమైన వారికి మందులు, కంటి అద్దాల ఉచిత పంపిణీ.**

**-అరైవ్ అలైవ్ భద్రత మహా ఉద్యమం ఇది నిరంతరంగా కొనసాగుతుంది**

**-సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్**

**హుజూర్ నగర్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలనీ సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ, గమ్యం చేరడం ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర పోలీసు శాఖ ప్రారంభించిన 'ఆరవ్ అలైవ్' మహా ఉద్యమం కార్యక్రమం 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణ హాల్ నందు ఏర్పాటుచేసిన వివిధ రకాల వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని బుధవారం రోజున జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రైవర్ వృత్తి చాలా కష్టతరమైన పనిని ఈ వృత్తిని ఎంచుకొని నిర్విరామంగా కష్టపడుతూ డ్రైవర్లు ఆరోగ్యాలను లెక్క చేయలేకపోతున్నారని ఎస్పి అన్నారు, డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని డ్రైవర్ యొక్క కంటి చూపు బాగా ఉంటే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని తెలిపారు. డ్రైవర్లకు వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అలాంటి వారు కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలి, కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని అన్నారు. చాలామంది డ్రైవర్లు కంటి చూపులు అశ్రద్ధ చేస్తున్నారని ఉద్దేశంతో రాష్ట్ర డిజిపి ఇచ్చిన పిలుపు మేరకు ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ పట్టణంలో సర్కిల్ పోలీసుల అధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిభిరం ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమానికి స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, లైన్స్ క్లబ్ డాక్టర్లు, స్థానిక కంటి ఆసుపత్రుల డాక్టర్ల సహకారంతో ఈరోజు పెద్ద ఎత్తున కంటి పరీక్షలు నిర్వహించాం అని తెలిపారు.రోడ్డు భద్రత అంటే రోడ్డు పై ప్రయాణించే వాహనదారులు వాహనాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాలను నివారించడం. రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకము, ప్రతి వహనదారుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, రోడ్డుపై ఎడమ వైపున వాహనాన్ని నడపాలి, ఎక్కడపడితే అక్కడ అవహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నదిప్తే ప్రమాదాలు సంభవిస్తాయి అన్నారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి అంటూ. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు కలిగి ఉండాలి, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు.




రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా 500 వందలకు పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సి ఐ చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్ఐ మోహన్ బాబు, గరిడేపల్లి ఎస్సై నరేష్, పాలకవీడు ఎస్ఐ కోటేష్, హుజూర్నగర్ ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ డా.ప్రవీణ్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ జిలానీ, డాక్టర్లు నాగేందర్, స్థానిక కంటి అస్పటల్ డాక్టర్ ప్రవళిక, లైయన్స్ క్లబ్ డాక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులు పరిశు భ్రంగా ఉండాలి...

**- జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్**

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగత పరిశుభ్రతను పాటించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలకు మంజూరైన సామాగ్రిని తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. విద్యార్థుల తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.విద్యార్థులు టాయిలెట్స్ ఉపయోగించే విధానాన్ని అడిగి తెలుసుకుని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించే విధంగా సూచనలు చేశారు. అంతకుముందు అనుముల గ్రామానికి రెడ్ కో పైలెట్ ప్రాజెక్టు ద్వారా మంజూరైన సోలార్ విద్యుత్ రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. సోలార్ సిస్టం మంజూరైన గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్, తాహసిల్దార్ రఘు ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు,ట్రాన్స్కోతదితర శాఖల అధికారులు ఉన్నారు.



# లారీ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి :ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):

కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారు. కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఇటీవల గెలుపొందిన ఐదుగురు కౌన్సిలర్లకు సన్మానం నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.లారీ యూనియన్ నాయకుల అభ్యర్థనలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, వాహనదారులు ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. “లారీ డ్రైవర్లు, యజమానులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత మాపై ఉంది” అని పేర్కొన్నారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు ఎఫ్‌సీ (ఫిట్‌నెస్ సర్టిఫికెట్) కోసం గ్రీన్ టాక్స్, తుక్కు టాక్స్ పేరుతో రూ.25 వేల వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. అయితే పక్క రాష్ట్రాల్లో ఇదే టాక్స్ రూ.1,000 వరకే పరిమితమైందని చెప్పారు. ఈ భారీ వ్యత్యాసం వాహనదారులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్పందిస్తూ ఈ అంశాన్ని సంబంధిత శాఖలతో చర్చించి న్యాయమైన పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. సింగిల్ పర్మిట్‌కు డిమాండ్ అలాగే లారీ యజమానులకు సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని యూనియన్ ప్రతినిధులు కోరారు. పలు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమల్లో ఉండగా, ఇక్కడ మాత్రం అనేక అనుమతులు తీసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీని వల్ల సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని వివరించారు.ఐక్యతతో ముందుకు సాగాలిని లారీ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన ఐదుగురు



కౌన్సిలర్లను ఎమ్మెల్యే అభినందిస్తూ, యూనియన్ ఐక్యతతో పనిచేస్తే సమస్యల పరిష్కారం సులభమవుతుందని సూచించారు. ప్రభుత్వం -- యూనియన్ సమన్వయంతో ముందుకు వెళితే స్థిరమైన పరిష్కారాలు సాధ్యమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు 22వ వార్డు కౌన్సిలర్ తునం కృష్ణ, ప్రధాన కార్యదర్శి 17వ వార్డు కౌన్సిలర్ యలమందల నరసయ్య, పయిడిమర్రి వెంకటనారాయణ, రామినేని శ్రీనివాసరావు, ఆవుల రామారావు, 12వ వార్డు కౌన్సిలర్ గుండపనేని పద్మ నాగేశ్వరావు, కనగాల నాగేశ్వరరావు, పెద్ది చంద్రమౌళి, కోటయ్య, జానీ బాబా, 28 వ వార్డు కౌన్సిలర్ తోట జ్యోతి శ్రీను, 23 వ వార్డు కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ , దొంగరి శ్రీనివాస్, నరసరాజు, వాడపల్లి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావును కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబును వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి లను లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఉద్యోగులకు హెల్త్ కార్డుల మంజూరు హర్షనీయం

-ఎస్ టి యు రాష్ట్రోపాధ్యాయ సంఘం

జనరల్ సెక్రెటరీ పాలూరి అంజయ్య

హుజూర్ నగర్ ఫిబ్రవరి 25

(ప్రజా జ్యోతి)



తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేసి నగదు రహిత వైద్యం అందించటానికి చర్యలు తీసుకోవడం పట్ల సూర్యాపేట జిల్లా ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి పాలూరి అంజయ్య హర్షం వ్యక్తం చేశారు. హుజూర్ నగర్ లో ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ కోటి ఇరవై లక్షల రూపాయల ప్రమాద భీమా, 10 లక్షల సాధారణ జీవిత భీమా కల్పించడంతో పాటు 17 లక్షల మందికి ఆరోగ్య భద్రత కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉండాలని, నిధుల కొరత లేకుండా చూడాలని, మోడల్ స్కూల్స్, గురుకుల, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు అందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఉద్యోగులు ఈ పథకంలో చేరేందుకు ఆప్షన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ పొందిన సిపిఎస్ ఉద్యోగులకు 100% ప్రభుత్వ ఖర్చుతో ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని కోరారు.

# కౌన్సిలర్ గా గెలిచిన నాటి నుండి విశ్రాంతి లేకుండ వార్డ్ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ఎండీ బురహాన్

భువనగిరి,ఫిబ్రవరి 25,

(ప్రజాజ్యోతి)భువనగిరి,మున్సి పాలిటీ పరిధిలో ని 27,వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా గెలిచిన నాటి నుండి విశ్రాంతి లేకుండా.ప్రజా సమస్య లె తన ప్రధాన ఎజెండా గా స్థానిక జలీల్ పుర,మరియు బీచ్ మహెల్లా లొ శానిటేషన్,మరియు వీధి దీపాలు వేయించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు వార్డు లొ ఎటువంటి ఆపద వచ్చిన ఎలాంటి సమస్య ఎదురైనా వార్డు,అభివృద్ధి కొరకు వెంటనే తనను సంప్రదించాలని అన్నారు.



# రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

రవాణా రంగ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడదాం

ఫిట్‌నెస్ ఛార్జీల పెంపు రవాణా రంగంపై కోలుకోలేని దెబ్బ

ఏఐఎంటీసీ ఉపాధ్యక్షులు వై. ఈశ్వరరావు

కోదాడ టౌన్, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):

కేంద్ర ప్రభుత్వం రవాణా రంగంపై చిన్నచూపు చూస్తూ, కార్పొరేట్ కంపెనీలకు వంత పాడుతోందని ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వై. ఈశ్వరరావు ధ్వజమెత్తారు. బుధవారం ఆయన విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తూ మార్గమధ్యలో కోదాడ లారీ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. స్వయం ఉపాధి పొందుతున్న చిన్న, చిన్న లారీ యజమానులు, డ్రైవర్ల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చలగటం అడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.10 ఏళ్లు దాటిన వాహనాలు తిరగకూడదనే కుట్రతో ఫిట్‌నెస్ ఛార్జీల పేరిట రూ. 33 వేల వరకు వసూలు చేయడం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము హైకోర్టు ద్వారా స్టే తెచ్చుకుని వెయ్యి రూపాయలే చెల్లిస్తున్నామని గుర్తు చేశారు.



తెలంగాణ ప్రభుత్వం కూడా ఫిట్‌నెస్ ఛార్జీలను తగ్గించి, పాత పద్ధతిలోనే వెయ్యి రూపాయలకే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు.ఇంధన ధరల పెరుగుదల, అధిక టోల్ ఛార్జీలు, ఇన్సూరెన్స్ ప్రీమియంల భారం రవాణా రంగాన్ని కుదేలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తిరుకు నిరసనగా ఐక్యంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్, ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ రామినేని శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ప్రధాన సలహాదారు,ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ ఆవుల రామారావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూణం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య,మాజీ అధ్యక్షులు గుండపనేని నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు చంద్రమౌళి, బాబా, కోటయ్య, గౌస్ తదితరులు లారీ యజమానులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా రావెళ్ల సీతారామయ్య

కోదాడ టౌన్,ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కోదాడ పట్టణానికి చెందిన రావెళ్ల సీతారామయ్య ఎన్నికయ్యారు. బుధవారం హైదరాబాదులోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక సందర్భంగా సీతారామయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోదాడ యూనిట్ అధ్యక్షుడిగా, జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రావెళ్ల సీతారామయ్య విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారు. వారి సేవలను గుర్తించి రాష్ట్ర కార్యవర్గం అసోసియేట్ అధ్యక్షులుగా



నియమించినందుకు గాను జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, వీరబాబు,భ్రమరాంబ, జానయ్య, హాజీ నాయక్, యస్ దాని, భిక్షం, నరసయ్య, శోభారాణి, కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తా

## చైర్‌పర్సన్ కుసుమకు నాయి బ్రాహ్మణ సంఘం సన్మానం

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**

కోదాడ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు హామీ ఇచ్చారు. బుధవారం కోదాడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు ఆలేటి గోపి ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని తెలిపారు. వృత్తి పరంగా ఎదురయ్యే కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ తోడుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ



అధ్యక్షులు ఆలేటి గోపి, సంఘం పెద్దలు సురభి నరసయ్య, తాడేపల్లి గోవిందరావు, ఆలేటి చిన్న సత్యనారాయణ, మాధవరపు సీతారాములు, ఆలేటి వెలగొండ,ఆలేటి వెంకటేశ్వర్లు, గుడిమల్ల శ్రీహరి, వినుకొండ శ్రీనివాస్, సన్నాయిల వీరబాబు, తూముల రాంబాబు, కేతవరపు సైదులు, పిన్నెల్లి మురళి, వెన్నెల శీను, ఆలేటి సహదేవ్ తాడేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో ముమ్మరంగా కాలువల పూడికతీత పనులు

## వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని 22వ వార్డులో వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు వీలుగా మురుగు కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, పూడికను తొలగించే పనులను బుధవారం ముమ్మరంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు (కుసుమ బాబు), స్థానిక కౌన్సిలర్ తూనం కృష్ణ సమక్షంలో ప్రోక్లైన్ సహాయంతో కాలువలను శుభ్రం చేయించారు. వర్షపు నీటితో స్థానికంగా నివసించే వారికి ఇబ్బందులు కలగకుండా పనులను చేపట్టినట్లు వారు తెలిపారు. కాలువల్లో నీరు నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని వార్డు ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కౌన్సిలర్ యలమందల నరసయ్య,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వీరారెడ్డి, మధు, హనుమంతరావు, ఉస్మాన్, పనింద్ర, సైదులు దేవమణి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో భూ వివాదం ఉద్రిక్తం

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ పై బాధితుని తీవ్ర ఆరోపణలు

## తండ్రీ కొడుకులు దాడి చేశారని మీడియా ముందు గోడు వెళ్లబోసుకున్న బాధితుడు

## నెమ్మది బాబు

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**

కోదాడ నియోజకవర్గంలో భూ లావాదేవీ వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావుపై నెమ్మది బాబు అనే వ్యక్తి తీవ్ర ఆరోపణలు చేశారు. ఐదు ఎకరాల వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ వ్యవహారంలో మోసం జరిగిందని, తనపై దాడి కూడా జరిగిందని ఆయన మీడియాకు వెల్లడించారు.బాధితుడి వాదన ప్రకారం, 2019 మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో రూ.70 లక్షలు మాత్రమే అందాయని, ఆ



మొత్తానికి మూడు ఎకరాల 10 కుంటల భూమి విక్రయించాలని పంచాయతీ స్థాయిలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూమిని తన పేరున రిజిస్ట్రేషన్ చేయాలని ఒప్పందం జరిగిందని పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితమే మూడు ఎకరాల 10 కుంటల భూమిని రూ.1.16 కోట్లకు విక్రయించారని, మిగతా భూమి రిజిస్ట్రేషన్‌లో ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. కాగా బుధ వారం ఉదయం 8 గంటలకు రిజిస్ట్రేషన్ విషయమై మాట్లాడేందుకు వెళ్లగా చైర్మన్ వంగవీటి రామారావు, ఆయన కుమారుడు అంబరీష్ కలిసి తనపై దాడి చేశారని నెమ్మది బాబు ఆరోపించారు. గుండెలపై దెబ్బలు తగిలి గాయాలయ్యాయని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయంలోనూ అవకతవకలు జరిగాయని, పేదల నుంచి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాల పేరుతో రాజకీయ లాభాలు పొందారని పేర్కొన్నారు.కాగా ఈ ఆరోపణలపై చైర్మన్ స్పందన కోసం ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# కోదాడలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## సకాలంలో కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు

కోదాడ టౌన్,ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే విద్యార్థులు తమ తమ పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ప్రభుత్వం విధించిన ఐదు నిమిషాల గడువుపై అవగాహన ఉండటంతో విద్యార్థులు గడువు సమయానికి ముందే కేంద్రాల వద్దకు చేరుకుని వేచి చూశారు. హాల్ టికెట్లను సరిచూసుకుని, నిబంధనల ప్రకారం పరీక్ష గదుల్లోకి ప్రవేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.



# మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్...

## - 2వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ సైదులు

**హాలియా,ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి)**

మాట ఇవ్వడమే కాదు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలోనే అసలైన రాజకీయ నాయకత్వం ఉంది.అని నిరూపించారు. హాలియా మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు.ఎన్నికల ప్రచార సమయంలో 2వ వార్డు ప్రజలు రహదారి పూర్తిగా గుంతల మయమైపోవడంతో ప్రజలు నడిచేందుకు వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను కౌన్సిలర్ దృష్టికి తీసుకు రావడంతో ఎన్నికలు పూర్తయిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధులను వెచ్చించి బుధవారం రోడ్డు మరమ్మత్తులు చేయించారు.సమస్యల పట్ల తక్షణమే స్పందించిన కౌన్సిలర్ ను వార్డు ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, మహమ్మద్ బాబుద్దీన్,సర్పంచ్ మదన్ రెడ్డి,నాగరాజు,కృష్ణ, శేఖర్,సాజిద్ తదితరులు ఉన్నారు.



# రెండు నెలల పసి కూనను కాళ్ళతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం



ఆలేరు ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతరలో దళిత, రజక కుటుంబ వ్యక్తులను కులం పేరుతో దూషించి, తీవ్రంగా కొట్టి హింసించి, రెండు నెలల పసికూనను కాళ్ళతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారీ దుర్మార్గులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కులదురహంకర దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కుమ్మరెలో జరిగిన మల్లన్న జాతర లో దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబానికి చెందిన గణేష్ మౌనిక దంపతులను ఆ గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి ఆయన అనుచరులు శ్రీనివాసరెడ్డి ఇతరులు అడ్డుకొని ఘర్షణకు దిగి గణేష్ పై దాడి చేసి దండం పెట్టిన , వేడుకొని వాళ్ల కళ్ళ దగ్గర రెండు నెలల చిన్న పాపను వాళ్ల కాళ్ల దగ్గర పెట్టిన కనకరించకుండా కాళ్లతో తన్ని పశువులగా ప్రవర్తించి కళ్ళతో తన్ని శిశువుని హత్య చేసిన దుండగులపై నేటికీ హత్యానేరం కేసు నమోదు చేయకపోవడం సిగ్గుచేటన్నారు కేవలం బిఎన్ఎస్ 194 సెక్షన్ నమోదు చేయడం అంటే అనుమానాస్పద మృతిగా , ఆత్మహత్యగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం హంతకులను కాపాడటమే నన్నారు.కులదురహంకర హత్యలకు పాల్పడిన వారిని కటినంగా శిక్షించాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఇక్బాల్, మండల కార్యదర్శి దూపాటీ వెంకటేష్, సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్,నాయకులు మొరిగాడి రమేష్, నల్లమాస తులసయ్య,వడ్డేమాని బాలరాజు, గనగాని మల్లేష్, కాసుల నరేష్, భాస్కర్, ఐలయ్య, అశోక్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో సుదర్శన హోమం

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని శ్రీవారుజాల వేణుగోపాలస్వామి దేవస్థానం గోపలాయపల్లి గ్రామంలో బుధవారం సుదర్శన హోమాన్ని వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దంపతులు సుదర్శన హోమాన్ని వేద పండితుల చేత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రోహిణి నక్షత్ర పురస్కరించుకొని బుధవారం ఉదయం 10 నిమిషాలకు సుదర్శన హోమాన్ని, మరియు తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధికారి చిట్టేడు వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాలు, మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల ఆరోగ్య కార్డులు - క్యాష్ లెస్ (ఈహెచ్ఎస్)

కోదాడ టౌన్,ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):

కోదాడ,రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ ఆదేశాల మేరకు ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు, ఉద్యోగులకు 1.20 కోట్ల ప్రమాద బీమా, 60 సంవత్సరాల లోపు సహజ మరణం చెందితే 10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ మంజూరు జేయడం లాంటి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించిన టీఎన్జీవోఎస్ నాయకులు. అనంతరం పరిశ్రమలు ఽ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహాకి, ఐఏఎస్ అధికారుల కమిటీ సభ్యులైన నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, ప్రతేకించి ఐఏఎస్ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావుకి ధన్యవాదములు తెలిపారు తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, కార్మిక, ఉపాధ్యాయుల, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ బాగస్వామ్యా ఉద్యోగ సంఘాల నిరంతర కృషి వల్ల ఉద్యోగుల ఆరోగ్య కార్డులు (ఈహెచ్ఎస్), వైద్య విభాగం 010 పద్దుక్రింద జీతాలు తిసూకునే ప్రక్రియా సాద్యమైంది. అలాగే భవిష్యతులో కూడ ప్రధాన డిమాండ్లైనా పిఆర్సి పెండింగ్



బిల్లులను నేలకు 700 కోట్ల నూండి 1500 కోట్లకు ఐక్యాంగా ఉండి హక్కులు సాదించుకుంటమని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు టీఎన్జీవోఎస్ జిల్లా నాయకులు వి ప్రకాశ్, ఎన్ రవి, టీఎన్జీవోఎస్ ప్రధాన కార్యదర్శి సూర్యాపేట జిల్లా ఎస్ నవీన్, ట్రైజరరీ ఎన్ ఆంజనేయులు, పర్యవేక్షకులు పి ప్రసాద్, టీఎన్జీవోఎస్ నాయకులు బి ఉమ శ్రీ, సాయి రాంరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జె లత, జూనియర్ అసిస్టెంట్ వి నాగస్పందన, పి మానస, ఏఈఈ హరిచంద్ర, ఏఈఈ తేజశ్రీ, ఏఈఈ పి ఊర్మిళ, టైపిస్ట్ పులి శ్రీనివాస్, టీఎన్జీవోఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రెండు నెలల రజక పసిపాప హత్యపై ఆగ్రహం -- దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

గ్రామ సర్పంచును వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్

నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి

గుండాల,ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):

గుండాల మండల కేంద్రంలోని మండల రజక సంఘం తీవ్రంగా ఖండించారు.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబంపై జరిగిన దాడి ఘటనలో రెండు నెలల పసిపాప మృతికి కారణమైన అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలని గుండాల మండల రజక సంఘం అధ్యక్షులు కొడపర్తి భాస్కర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షులు కొడపర్తి భాస్కర్ మాట్లాడుతూ కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతర సందర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం ఆలయంలోకి వెళ్లగా, టికెట్ లేదని చెప్పి వారిపై దాడి చేయడం అమానుషమని అన్నారు.కుటుంబ సభ్యులు వేడుకున్నప్పటికీ దాడి ఆపకపోవడం దుర్మార్గమని



పేర్కొన్నారు. దాడి సమయంలో రెండు నెలల పసిపాప తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. ఈ ఘటన రాష్ట్రాన్ని కలచివేసిందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని, పసిపాప మృతికి బాధ్యులైన వారిపై హత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనలో గ్రామ సర్పంచును వెంటనే అరెస్ట్ చేయాలని, బాధితులపై కేసు నమోదు చేసిన పోలీసు అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి అవసరమైతే సస్పెండ్ చేయాలని కోరారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి తగిన రక్షణ కల్పించి, సరైన నష్టపరిహారం అందించాలని,రాష్ట్రంలో రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.దోషులకు కఠిన శిక్ష పడే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

# డ్రైనేజీ ధ్వంసం.. రహదారిపై మురుగునీరులోనే ప్రయాణం

నాంపల్లి,ఫిబ్రవరి,25(ప్రజా జ్యోతి)

నాంపల్లి పట్టణ కేంద్రంలో బస్టాండ్ నుండి రచ్చబండ కు నేరుగా చేరుకునే అంతర్గత రహదారిపై ధ్వంసమైన డ్రైనేజీ మురుగునీరు చేరడం వల్ల వాహనదారులు, బాటసారులు, ఈ అంతర్గత రహదారిపై ప్రయాణించాలంటే వణికిపోతున్నారు. రాత్రి సమయంలో ఈ దారిపై ప్రయాణించడం మరింత కష్టతరంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మురుగునీరు, చిన్నపాటి వర్షం నీరు రోడ్డుపై నిలిచి బురద గుంటలుగా మారి ఈగల, దోమలకు ఉత్పత్తి కేంద్రాలుగా తయారు కావడంతో పరిసరాల్లో నివసించే ప్రజలు దోమల బెడదతో అంటు రోగాల బారిన పడుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నాణ్యత ప్రమాణాలతో కూడిన సిసి రోడ్లు నిర్మించాలని, పైపు లీకేజీలను అరికట్టడం లేదా నీటి సరఫరా కోసం కొత్త పైపులైన్ వ్యవస్థ ఏర్పాటు చేయడం, డ్రైనేజీ వ్యవస్థనుమెరుగుపరచడానికి యుద్ధప్రాతి ప్రాదికన తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# బుల్లెట్‌పై బాబు 'సుడిగాలి' పర్యటన

**వార్డు సమస్యలపై యుద్ధం!**

**కోదాడలో జననేత తీరుకు సామాన్యుల జేజేలు**

**ఫీల్డ్ లెవల్‌లోనే అధికారులకు ఆదేశాలు..**

**తక్షణ పరిష్కారానికే మొగ్గు**

**ప్రజలతో మమేకమవుతూ.**

**22వ వార్డులో అకాల వర్షంతో నీటి నిల్వ రంగంలోకి దిగిన వెంకటరత్నం బాబు**

**క్షేత్రస్థాయిలో నిలిచిన నీటిని జెసిపిలతో తక్షణమే తొలగింపు**

**నేడు 19వ వార్డులో డ్రైనేజీ, రోడ్ల పురోగతిపై పరిశీలన**

**సర్పంచ్‌గా ఉన్న అనుభవంతో అధికారులకు దిశానిర్దేశం**

**కోదాడ, ఫిబ్రవరి 25 (ప్రజా గొంతుక):**

కోదాడ పురపాలక పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మున్సిపల్ చైర్మన్ భర్త, సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. పదవుల కోసం కాకుండా, ప్రజల కష్టాలను తీర్చడమే పరమావధిగా ఆయన బుల్లెట్ మోటార్ సైకిల్‌పై పట్టణంలోని గల్లీ గల్లీని చుడుతూ 'సుడిగాలి' పర్యటనలు నిర్వహిస్తున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా వార్డుల్లో పర్యటిస్తున్న ఆయన పట్టుదలను చూసి పట్టణ వాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వార్డుల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరతను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వెంకటరత్నం బాబు ప్రాధాన్యతనిస్తున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న చోట, తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ఆయన స్వయంగా పర్యటించి స్థానికులతో ముఖాముఖి మాట్లాడుతున్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వీధి దీపాల సమస్య, పారిశుధ్య లోపాలపై ఆయన తీవ్రంగా స్పందిస్తున్నారు. అధికారులను కార్యాలయాల నుండి బయటకు రప్పించి, అక్కడికక్కడే సమస్యను చూపించి తక్షణమే పరిష్కరించాలని కఠిన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రజల్లో ఆశలు సాధారణంగా నాయకులు కార్లలో, ప్రోటోకాల్‌తో తిరుగుతుంటారు. కానీ



వెంకటరత్నం బాబు మాత్రం సామాన్యుడిలా బుల్లెట్‌పై తిరుగుతూ ప్రతి ఇంటి గడపను పలకరిస్తున్నారు. సమస్యలు ఆఫీసులో కూర్చుంటే తెలియవు, ప్రజల మధ్యకు వస్తేనే తెలుస్తాయి అన్న ఆయన మాటలు స్థానికుల్లో భరోసా నింపుతున్నాయి. ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్నా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించే వరకు తాను విశ్రమించబోనని ఆయన స్పష్టం చేస్తున్నారు. నిన్న కురిసిన అకాల వర్షానికి 22వ వార్డులోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వెంకటరత్నం బాబు వెంటనే అక్కడికి చేరుకున్నారు. అధికారుల కోసం వేచి చూడకుండా, తన సొంత చొరవతో తక్షణమే జెసిపి యంత్రాన్ని రప్పించి, మురుగు కాలువల్లో అడ్డంకులను తొలగించి నిలిచిన నీటిని బయటకు పంపించారు. ఆయన తీసుకున్న ఈ సత్వర నిర్ణయంతో స్థానికులకు పెద్ద ఉపశమనం లభించింది.ముఖ్యంగా 19వ వార్డులో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను, మెయిన్ రోడ్లకు అనుసంధానంగా ఉన్న రోడ్ల పరిస్థితిని ఆయన నిశితంగా పరిశీలించారు. వర్షం నీరు కానీ, మురుగు నీరు కానీ ఎక్కడా నిల్వ ఉండకుండా, శాస్త్రీయ పద్ధతిలో మెయిన్ డ్రైనేజీ లైన్లకు వీటిని ఎలా అనుసంధానించాలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. మెయిన్ రోడ్లకు కలిసే లింక్ రోడ్లు ఆక్రమణకు గురి కావడం వల్ల వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గమనించి, వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.పనుల్లో నాణ్యత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని అధికారులకు, కాంట్రాక్టర్లకు బాబు హెచ్చరికలు జారీ చేశారు. మున్సిపల్ నిధులు దుర్వినియోగం కాకుండా, ప్రతి పైసా ప్రజల ప్రయోజనం కోసమే ఖర్చు కావాలని ఆయన పట్టుబడుతున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు, విలీన గ్రామాల్లోని అంతర్గత రోడ్ల అభివృద్ధిపై కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.

**ప్రజల నుంచి విశేష స్పందన**

వెంకటరత్నం బాబు చేస్తున్న ఈ పర్యటనలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది.



**సర్పంచ్ అనుభవంతో పక్కా ప్రణాళిక:**

గతంలో కోదాడ సర్పంచ్‌గా పనిచేసిన అపారమైన అనుభవం ఆయనకు ఇప్పుడు కొట్టిన పిండిలా మారింది. పనులు ఎక్కడ ఆగిపోతున్నాయి? అధికారుల వద్ద నుంచి పనులు ఎలా వేగవంతం చేయించాలి? అనే అంశాలపై ఆయనకు ఉన్న పట్టుతో సమస్యలను చకచకా పరిష్కరిస్తున్నారు. బుల్లెట్ బండిపై సామాన్యుడిలా ఆయన తిరుగుతున్న తీరు చూసి వార్డు ప్రజలు మా సమస్యలను గుర్తించే నాయకుడు మా మధ్యకు వచ్చారు అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఒక నాయకుడు స్వయంగా మా వీధికి వచ్చి సమస్యలు అడగటం మేము ఇప్పటివరకు చూడలేదు. ఆయన పట్టుదల చూస్తుంటే కోదాడ ముఖచిత్రం త్వరలోనే మారుతుందని నమ్ముతున్నాం అని పలువురు వార్డు వాసులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రగతిలో ఆయన చూపిస్తున్న చొరవ, వేగవంతమైన నిర్ణయాలు ఇప్పుడు కోదాడలో హాట్ టాపిక్‌గా మారాయి.

**అధికారులకు హెచ్చరిక**

అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులను వెంకటరత్నం బాబు హెచ్చరించారు. కోదాడ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ వార్డు పర్యటనలలో కౌన్సిలర్లు తునం కృష్ణ, కొల్లా కోటిరెడ్డి, ఎలమందల నరసయ్య, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మందలపు శేషయ్య, గంధం పాండు, ఒంటిపులి శీను, దేవమణి,పోటు రంగారావు, ముంద్ర రామారావు, వీరారెడ్డి,మధు, హనుమంతరావు, ఉస్మాన్, పనింద్ర సైదులు , పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



**మునగాల, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**

మునగాల మండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామ శివారులోని కృష్ణానగర్, బరకత్ గూడెం, రామపురం గ్రామాల మధ్య గుట్టల్లో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయము నందు మార్చి మూడవ తేదీన మంగళవారం నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవ గోడపత్రికను బుధవారం బరాకత్ గూడెం గ్రామం నందు ఆ గ్రామ సర్పంచ్ చల్లా గురవయ్య ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు వారణాసి బుచ్చి రామయ్యశాస్త్రిఆధ్వర్యంలోఘనంగా నిర్వహించేందుకు మూడు గ్రామాల పాలకవర్గ సభ్యులు, ప్రజలు, దాతలు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారని, స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగాఅంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవాలయ కమిటీ ఏర్పాటు పూర్తి చేసిందన్నారు, మార్చి 3వ తేదీన ఉదయం 11 గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు, మునగాల,నడిగూడెం మండలాల నుండే కాకుండా జిల్లావ్యాప్తంగా వివిధ మండలాల నుండి నుండి భారీ ఎత్తున తరలి వచ్చే ప్రజలకు మరియు భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి లోను కాకుండా దేవాలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజ రమేష్ బాబు, మాజీ సర్పంచ్ వీరమ్మ, గ్రామస్తులు కాలే సామెల్, పందిరి పుల్లారెడ్డి, నాగరాజు,లింగరాజ్, గోపులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘు ఆశయాలను సాధిద్దాం: పూర్ణ చందర్ రావు

కోదాడ టౌన్,ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):

కోదాడ మాజీ ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు పరిశాల రఘు ఆశయాలను సాధించిన నాడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళు లు కోదాడ ఎలక్ట్రాన్ మీడియా గౌరవ అధ్యక్షులు పూర్ణ చందర్ రావు అన్నారు రఘు ప్రథమ వర్ధంతి సందర్భంగా పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో విలేకరులు రఘు సమాధి వద్దకు వెళ్లి కొవ్వొత్తులు వెలిగించి పూలమాలలు సమాధి వద్ద ఉంచి నివాళులర్పించారు అనంతరం పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ పడిశాల రఘు ఎలక్ట్రాన్ మీడియా రంగానికి ఎనలేని సేవలు చేసి ఎలక్ట్రాన్ మీడియా రంగం అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు విలేకరుల



ఆపదంటే అర్ధరాత్రి అయినా లెక్క చేయకుండా వారి సమస్యను పరిష్కరించిన తర్వాతనే తన పనులు చూసుకునేవాడని అలాంటి ఉన్నత విలువలు కలిగిన జర్నలిస్టును కోల్పోవడం ఎలక్ట్రాన్ మీడియా రంగానికి తీరని లోటు అని తెలిపారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ గౌరవ అధ్యక్షులు బంక వెంకటరత్నం ,చీమ చంద్రశేఖర్ ఏపూరి సునీల్ రత్నాకర్, ఎన్ శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అండతోటే బహుజనులపై అగ్రకుల దాడులు

## కుమ్మెర మల్లన్న జాతరలోరెండు నెలల చిన్నారి మృతి పై అంబేద్కర్ విగ్రహం ముందు కండ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన

**మునగాల, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతోటి రాష్ట్రంలో దళిత గిరిజన బహుజనులపై అగ్రకుల పెత్తందారుల దాడులు దౌర్జన్యాలు హత్యలు చేస్తున్నారని, నివారించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఘోరంగా విఫలమయ్యారని తెలంగాణ రజక సంఘం జిల్లా నాయకులు పొనుగోటి రంగా అన్నారు, ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్నజాతరలో రజక కుటుంబంపై అగ్రకుల దాడిలో రెండు నెలల చిన్నారి పాప మృతి చెందడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం నందు తెలంగాణ బీసీ సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు యువకులు దాడి ఘటనలో మరణించిన చిన్నారి పాప చిత్రపటాలని చేతపట్టుకుని, తమ కండ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఆయన సాధించిన అతిపెద్ద రాజ్యాంగ హక్కులు హరించబడుతున్నాయని తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కారు ప్రజాస్వామ్యాని కూని చేస్తూ కులాల పేర కుంపటి పెట్టి దళిత బహుజనులపై తమ పార్టీకి చెందిన అగ్రకుల నాయకుల చేత దాడులు చేయిస్తున్నారని నినదిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొనుగోటి రంగా మాట్లాడుతూ, కుమ్మెర మల్లన్న జాతరలో దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబంపై అగ్రకులా అహంకారంతో రెడ్డి కులానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్యాయంగా ఘర్షణకు దిగి రజక మహిళలపై దాడి చేసి తమ చేతిలో ఉన్న చంటి పాప పై సైతం విచక్షణ కోల్పోయి దాడి చేసి చిన్నారి మరణానికి కారణమయ్యారని, 6 గంటల పాటు రజక కుటుంబ సభ్యులపై విచక్షణ రహితంగా అగ్రకుల పెత్తందారులు దాడి చేస్తున్న స్థానిక పోలీసులు నివారించడంలో విఫలమయ్యారు అన్నారు,ఇంత జరుగుతున్న నేటికీ దోషులను గుర్తించి అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు, ఇప్పటికైనా తక్షణమే ఘటనలో బాధ్యులైన దోషులపై చట్టరీత్యా కఠినమైన కేసులు నమోదు చేసి



న్యాయస్థానం ముందు హాజరు పరిచి శిక్షపడేటట్లు ప్రభుత్వం పని చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు, రజక సంఘం ఇతర ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులని కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారాం, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం వినోద్, జనసేన మండల నాయకులు పసుపులేటి సందీప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి శివ, ఆంజనేయ శర్మ, రజక సంఘం నాయకులు తంగెళ్ల శివ, తంగేళ్ల బుజ్జిబాబు, తంగేళ్లభరత్, గరిడేపల్లి బుజ్జిబాబు, కే శివ, తంగెళ్లసతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మునగాల మండలంలో మహిళా శ్రీ శక్తి భవనాల శంకుస్థాపనలు

**మునగాల, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**

మునగాల మండలంలోని జగన్నాథపురం మరియు నర్సింహుల గూడెం గ్రామాల్లో మహిళా శ్రీ శక్తి భవనాల నిర్మాణాలకు బుధవారం గ్రామ సర్పంచులు శంకుస్థాపనలు చేశారు. జగన్నాథపురం గ్రామంలో మహిళా శ్రీ శక్తి భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బొల్లం యమునా లింగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవనం నిర్మాణం పూర్తయితే మహిళా సంఘాల కార్యక్రమాలకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలందరి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, ఏఈ వసంత, ఉపసర్పంచ్ మద్దనాల మల్లికార్జున్, 8వ వార్డు సభ్యురాలు నీలారపు పద్మ, మాజీ సర్పంచ్ ఎస్కే సైదా, రంజాన్ జాన్ మియా, వెంకన్న, వీరయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నర్సింహుల గూడెం గ్రామంలో పొదుపు సంఘం భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవనం పూర్తయితే మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత సౌకర్యం కలుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని సూర్యాపేట జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ వసంత, ఉపసర్పంచ్ మొగిలి చర్ల సీతారాములు, వార్డు సభ్యులు, మాజీ





ఎంపీటీసీ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ కొండారెడ్డి, వివోఏలు, పొదుపు సంఘం అధ్యక్షురాలు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగత్ పల్లిలో మహిళా ఐక్యతకు ప్రతీకగా నూతన భవనం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జగత్ పల్లి గ్రామంలో మహిళల అభివృద్ధి మరియు సాధికారతకు మరింత బలాన్నిచ్చే దిశగా మహిళా శక్తి భవన శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జగత్ పల్లి సర్పంచ్ ఇట్టామోని గీతా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో పి.ఆర్.ఏ.ఈ దామోదర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీఓ తార్య నాయక్ పాల్గొని మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా



ముందుకు రావడానికి ఇలాంటి భవనాలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఉడుతల భవాని కోటేష్, కొంతం సరళ, కిరణ్, ఫకీరు అక్షయ, రాఘవేందర్, ఫకీర యాదిరెడ్డి, సి.సి లక్ష్మి, ఉడుతల మంగ, బింగి లతా, నోముల పెంటమ్మ, రొక్కం స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**వేములపల్లి ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి) :-**

వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని జెడ్పిహెచ్ ఎస్ స్కూల్ నందు బేటి పడావో బేటి బచావో కార్యక్రమము సిడిపిఓ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా కూడా బాల్యవివాహాలు జరగకూడదని దానివల్ల పిల్లల్లో నష్టాలు కలుగుతాయని పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగరని 18 సంవత్సరాల నిండిన తర్వాత 21 సంవత్సరాలు లోపు పెళ్లి చేసుకోవచ్చని పిల్లలకు తెలియజేయడం జరిగింది.గ్రామంలో అక్రమ దత్తత పిల్లల అమ్మకాలు జరగకూడదని గ్రామ ప్రజలకు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పిల్లలకు బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల మీద వ్యాసరచన పోటీ పెట్టడం జరిగింది. అందులో మెరుగ్గా రాసిన నలుగురు పిల్లలకు బహుమతులు సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని, గ్రామ సర్పంచి పిల్లల సందీప్ , ఆలయ కమిటీ చైర్మన్ విద్యాసాగర్ ,ఇన్చార్జి హెచ్ఎం ఎండీ అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు పి రవికుమార్ ,ఎ పుల్లయ్య ,ఎ పద్మ, అంగన్వాడీ టీచర్స్ కాంతమ్మ, అనిత గ్రామస్తులు పాల్గొన్నారు.





# కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన

**నడిగూడెం, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి:**



మహబూబ్నగర్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న స్వామి జాతరలో రజకులపై జరిగిన దాడిని ఖండిస్తూ మండల కేంద్రంలో బుధవారం పలుకుల సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రజకులపై జరిగిన దాడిన తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శిశువు మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం బాధిత కుటుంబానికి కోటి రూపాయలే ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు, కొరట్ల శ్రీను, వీరస్వామి, రైతు సంఘం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాతంగి ఏసుబాబు, ఎమ్మెస్ ఎఫ్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు పందిటి నవీన్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, గీత కార్మిక సంఘం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, దాసరి శీను, తంగేళ్ల మహేష్, దనయ్య, ప్రసాద్, తంగెళ్ల లింగయ్య, కుల సంఘాలు పాల్గొన్నారు.

# కలకోవ గ్రామంలో మహిళ శ్రీ శక్తి భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ మండవ వెంకటాద్రి



**మునగాల ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**

మునగాల మండలపరిధిలోని కలకోవగ్రామంలో బుధవారం పొదుపు సంఘం భవన నిర్మాణానికి గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతూ.. భవనం నిర్మాణం పూర్తయితే మహిళా సంఘాల కార్యకలాపాలకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని,ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామంలో నాయకులు ప్రజలు పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందించాలని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతి రాజ్ ఏఈ వసంత, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్, 5వవార్డు మెంబర్ సిద్దుల వీరయ్య, మాజీ సర్పంచి చిర్రా శ్రీనివాస్, ఈవో ఏ లు పద్మ, లక్ష్మయ్య, పొదుపు సంఘంబంధం అధ్యక్షురాలు పనస లక్ష్మి, పనస శంకర్, కాసాని ముత్తయ్య, పనస అంజయ్య, ముదిగొండ శ్రీనివాస్, పాతకోట్ల సరిత, సునీత, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలకు ఆహ్వానాలు

**మోత్కూరు ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణంలోని శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు మార్చి 3న ఘనంగా నిర్వహించనున్న సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలను ప్రజాప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ని దేవాలయ కమిటీ చైర్మన్ గుండగొని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో కలిసి కళ్యాణ మహోత్సవాలకు ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఆహ్వానాన్ని స్వీకరించి, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు ని కలిసి మహోత్సవాలకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు బయ్యాని రాజు, పాలోజు శేఖర చారి, జనిగల శ్రీను, అలకుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు. మార్చి 3న నిర్వహించనున్న శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవాలు భక్తుల సమక్షంలో వైభవంగా జరగనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.


# కన్నుల పండువగా ప్రీతి శివ శంకర్ రెడ్డిల వివాహం

**నూతన వధూవరులను ఆశీర్వదించిన**

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**

నూతన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,బుధవారంనల్గొండ పట్టణంలోని ఉషా గార్డెన్ లో పెద్దవూర రెవెన్యూ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి,అరుణ దంపతుల కుమార్తె ప్రీతి రెడ్డి,శివ శంకర్ రెడ్డిల వివాహ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ వివాహ వేడుకలకు నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను సత్కరించిఅక్షింతలు వేసి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారుఈ వేడుకల్లో నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ స్వర్ణ మానస,సుమన్,హాలియా మున్సిపల్ చైర్మన్,చింతల చంద్రారెడ్డి, రెవెన్యూ అధికారులు,మరియు రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# నవవధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**భవాని నిఖిల్ వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న**

**మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**



**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ బుధవారం నందికొండ మున్సిపాలిటీలో జరిగిన ఒక వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక వివరాల్లోకి వెళితే నందికొండ హిల్ కాలనీకి చెందిన శ్రీనివాస్ కుమార్తె భవాని, నిఖిల్ ల వివాహ మహోత్సవం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం నవ దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుందర్ రెడ్డి,8వ వార్డు కౌన్సిలర్ రమణ,సైదులు, మాజీ కౌన్సిలర్ రమేష్ జీ,స్థానిక నాయకులు కోదండరావు,మక్బూద్ అలీ, సైదా రావు,ఘని,శివ,శాంతా కుమారి, రాజా,అర్జున్,జీవన్,సాం ఖ,మల్లేష్,వెంకీ తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.



# వైద్య సేవల్లో మెరుగుదలకు చైర్మన్ పిలుపు

**ఎమ్మెల్యే కుంభం సహకారంతో మంత్రిని కలుస్తా**

**- మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు**

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు వైద్య సిబ్బందిని కోరారు. బుధవారం పురపాలక కార్యాలయంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ, షుగర్ తదితర సాధారణ వ్యాధులతో వచ్చే రోగుల కోసం అవసరమైన మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని సూచించారు. విధులు ముగిసిన తర్వాత కూడా అత్యవసరంగా వచ్చే రోగులకు ప్రాథమిక చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సుమారు 15 వేల జనాభా గల పోచంపల్లి మున్సిపాలిటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్గా అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సంబంధిత మంత్రిని త్వరలోనే కలవనున్నట్లు తెలిపారు. పట్టణంలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రైవేట్ ఆసుపత్రులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.



# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మోత్కూరు ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**





యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ స్వయంభూ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం (రాముని బండ, జామచెట్లబావి -- కొండాపురం)లో నూతన కమిటీని 25 ఫిబ్రవరి 2026, బుధవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ వివరాలు

అధ్యక్షులు, శ్రీ బీసు భాషాగౌడ్ ప్రధాన కార్యదర్శి, శ్రీ నీలయాక స్వామి ముదిరాజ్ కోశాధికారి, శ్రీ మర్రి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు, శ్రీ మొలకల మధు, బీసు రాంబాబు, బీసు రవి, దబ్బుటి శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు: బీసు మల్లేష్, మన్నె నాగార్జున సహాయ కోశాధికారి, మన్నె నవీన్ సంయుక్త కార్యదర్శులు, బట్టు నరేష్, కల్వల రాము, మర్రి మధు, మన్నె బాలకృష్ణ ప్రచార కార్యదర్శులు, బీసు రంజిత్ కుమార్, సారగండ్ల జగన్నాథం, మర్రి కిరణ్, మన్నె వెంకటేష్ కార్యవర్గ సభ్యులు మన్నె పాండు, బీసు రాకేష్, బీసు రాము, పసుల చంద్రయ్య, బాలగాని కృష్ణ, బీసు శ్రీనివాసు, నీల యాకయ్య, బట్టు రాజశేఖర్, నీల కరుణాకర్, బీసు మత్స్యగిరి, మన్నె నాగార్జున, ఆరె సోమరాజు గౌరవ సలహాదారులు, శ్రీ బీసు శ్రీకాంత్ గౌడ్ (కౌన్సిలర్), మన్నె అంజయ్య, బీసు సత్తయ్య (తండ్రి రామస్వామి), బీసు భాషా, బీసు మల్లికార్జున, గనగాని కృష్ణ, దబ్బుటి రమేష్, మొలకల రమేష్, మర్రి వెంకన్న, మన్నె సత్యనారాయణ, గనగాని నాగేష్, బీసు ప్రశాంత్ కార్యక్రమంలో ముందుగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆలయ పురోభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, ఈ అవకాశం రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు శ్రీ మొలకల మధు, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ గనగాని నాగేష్, కు వీడ్కోలు సన్మానం నిర్వహించారు. అనంతరం నూతన మోత్కూర్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ శ్రీ బీసు శ్రీకాంత్ గౌడ్, ని దేవస్థాన నూతన కమిటీ తరఫున ఆత్మీయంగా సన్మానించారు. బాబు శర్మ, శ్రీ సీతారాములకు అభిషేకం నిర్వహించి నూతన కమిటీకి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో జామచెట్లబావి, కొండాపురం గ్రామాల పెద్దలు, ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీ అస్వస్థకు గురై మృతి

నాంపల్లి,ఫిబ్రవరి,25(ప్రజాజ్యోతి):మండలంలోని రాజ్యా నాయక్ తండ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. బుధవారం ఉపాధి హామీ పనుల్లో బాగంగా నేలపై రాళ్లు ఏరుతుండగా రామావత్ లక్ష్మణ్ (73)అనే వృద్ధ కూలీ అస్వస్థకు గురై కింద పడిపోయారు. తోటి కూలీలు గమనించి సీపీఆర్ చేసిన ఫలితం లేకపోయింది. 108 కు ఫోన్ చేసి సమాచారం



అందించగా పని ప్రదేశానిక్ సిబ్బంది వచ్చి నాడి పట్టి పరిశీలించిగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇట్టి సమాచారం ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఏపీఓకి సమాచారం ఇవ్వగా, ఏపీవో గుంటుక వెంకటేశం, సర్పంచ్ రామావత్ బుజ్జి, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి, పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం చేయవలసిందిగా కుటుంబ సభ్యులకు సూచించడం జరిగింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ఏకశీల చలిదోన లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**ఈనెల 26 నుండి మార్చి 2 వరకు బ్రహ్మోత్సవాలు**





నాంపల్లి,ఫిబ్రవరి,25(ప్రజాజ్యోతి):మండలంలోని తుంగపాడు,టిపి గౌరారం గ్రామాల మధ్య గుట్టపై వెలసిన శ్రీ ఏకశీల చలిదోన లక్ష్మి నరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలకు శుభ ముహూర్తం ఖరారైంది. ఈనెల 26 నుండి మార్చి 02 వరకు పంఛాహ్లక దీక్షతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు బుధవారం దేవాలయ కమిటీ చైర్మన్ వట్టికోటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ నెల ఉదయం 6-30 లకు, అలంకరణ అఖండ దీపారాధన, పాతకాల పూజ. మధ్యాహ్నం 2:00 గంటలకు స్వామివారి పూజా తీర్థ ప్రసాద వినియోగం. రాత్రి 8: గంటలకు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ,ఈనెల 27 మధ్యాహ్నం 12 గంటలకు పూజలు, నైవేద్యం, తీర్థ ప్రసాదం, రాత్రి భజనలు, 28న పాతకాల పూజలు భజనలు కార్యక్రమాలు జరగనున్నాయి, మార్చి 01, ఆదివారం ఉదయం 6:30, గంటలకు హోమము, పూర్ణాహుతి, శ్రీ స్వామివారి రథోత్సవం, చక్ర తీర్థం, జరగనున్నాయి. రథోత్సవ ప్రారంభకులు, ముఖ్య అతిథులు, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరుకానున్నారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగును, భక్తుల ప్రయాణానికి ఇబ్బంది కలగకుండా రెండు గ్రామాల భక్తులు దేవాలయానికి రావడానికి 80 ట్రిప్పుల మట్టి కొట్టించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహణ అధికారి జల్లేపల్లి జయ రామయ్య మాట్లాడుతూ భక్తుల రద్దీ దృశ్య ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడతారని, భక్తులు క్రమశిక్షణతో వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నెంబర్లు భట్టు రవిందర్, కడారి వెంకటయ్య, కోమ్ము కోటమ్మ, తన్నీరు అంజయ్య, ఉన్నారు.

# గుండాల మండలంలో వాహనాల తనిఖీ

**గుండాల, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలం పరిధిలో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని రామారం గ్రామం శివారులో పోలీసులు వాహనాలను ఆపి పత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే



తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం



చేశారు. రోడ్డు భద్రత కోసం ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సత్యనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, జయ ప్రకాష్, స్వప్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వరునికి క్షీరాభిషేకం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కనుముక్కల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో భాగంగా ఆలయకర్తలు కోట మల్లారెడ్డి, పుష్పలత ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య 108 కళశములతో క్షీరాభిషేకం కనుల పండువగా నిర్వహించారు. అలాగే నిత్య హోమం, శ్రీ సుదర్శన హవనం, హోమ బలిహరణం, తీర్థ ప్రసాద గోష్టి శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ పాండురంగ స్వామి భజన మండలి, పోచంపల్లి వారి భజనలతో ఆలయ ప్రాంగణం భక్తిపారాయణంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గట్టు పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షులు కోట అజిత్ రెడ్డి, గౌరవ సలహాదారు భోగ చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నూకల లింగస్వామి యాదవ్, సభ్యులు రంగ మధు గుప్తా, కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి, కట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల చారి, కోట మధుమోహన్ రెడ్డి, కోట రంగారెడ్డి, మంచాల నవీన్, మేకల తిరుమలేష్ యాదవ్, సిరిపంగి రాములు, పట్నం పారిజాత, కర్నాటి భార్గవి, దారెడ్డి ఐశ్వర్య, చుక్క మంజుల, ఆవుల మాధవి భక్తులు పాల్గొన్నారు.



# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు.



నడిగూడెం, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి:
వేసవి కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీలు ఏర్పాటు చేసి ముందస్తు ప్రణాళికలు చేపడుతున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కేశవాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ గోసుల రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బోర్ మోటార్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని,వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని తెలిపారు. పైప్ లైన్లకు లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మత్తులు చేపట్టి నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ వాటర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్ నూతన చైర్మన్ బాలమణి భాస్కర్ కు సన్మానం

**ఆలేరు ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన బీజన బాలమణి భాస్కర్ కు మున్సిపల్ ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ చింతలపాలెనీ సునీత శ్రీనివాస్ రెడ్డి బుధవారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

## 5000 రూపాయలు ఆర్థిక సాహాయం అందజేసిన తాపీ మేస్త్రి సంఘం

**అడ్డగూడూరు ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందిన గూడెపు యల్లయ్య అనారోగ్య సమస్యలతో మరణించడం జరిగింది అట్టివిషయాన్ని తెలుసుకున్న అడ్డగూడూరు తాపీ మేస్త్రి సంఘం గూడెపు యల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గూడెపు కొమురెల్లి గజ్జెల్లి రవి, పనికేరా సత్తయ్య,బోడ నర్సయ్య,గజ్జెల్లి క్రిష్ణ, చుక్క అంజయ్య, బోడ పాండు, ఎర్ర రాజు,గజ్జెల్లి రాములు, మేస్త్రి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వార్డులలో మౌలిక వసతుల కల్పనే ద్వేయంగా పనిచేయాలి-చైర్మన్ దొంతగాని శ్రీనివాస్

**హుజూర్ నగర్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

వార్డులలో మౌలిక వసతుల కల్పనే ద్వేయంగా అధికారులు పనిచేయాలనీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ తెలిపారు. బుధవారంహుజూర్ నగర్ పురపాలక సంఘు కార్యాలయ ఆవరణలో కౌన్సిల్ సమావేశం చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. సమావేశములో ప్రతి వార్డులో ఉన్న వీది దీపములు, నీటి సరఫరా, రోడ్లు డ్రైనేజ్ మరియు పారిశుద్ధ్య సమస్యలు వార్డుల వారీగా తెలుసుకొని తక్షణమే పరిష్కరించాలని అధికారులను సిబ్బందికి తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున రావు , కమిషనర్ బి. శ్రీనివాస్ , అన్నీ వార్డుల కౌన్సిలర్లు, కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# మల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

రాజాపేట ఫిబ్రవరి (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం మొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు శ్రీకాంత్ వివరాలు చెప్పారు. కలెక్టర్ గా ఆర్. వైష్ణవి, డీఈఓ గా ఎం. పవన్ తేజ, ఎంఈఓ గా వి. అక్షిత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఎన్. నందిని ఉపాధ్యాయులుగా జి. హరీష్, బి . శ్రీచందన, జి. పావని లు చక్కగా వ్యవహరించినట్లు



చెప్పారు. న్యాయ నిర్ణేతలుగా, కార్యక్రమ విజయవంతానికి పాఠశాల ఉపాధ్యాయులు చిక్క ఉదయ్ కుమార్ సహకరించినట్లు తెలిపారు. మల్ల గూడెం సర్పంచి జన్నపల్లి బాలరాజు రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రెడ్డి బోయిన పోచమ్మ రాజులు విద్యార్థులను అభినందించారు.

# దివీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్లద్దాలు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి )**

లింగోజిగూడెం పరిధిలోని దివిస్ లబోరాటోరీస్ సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం చౌటుప్పల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఇటీవల నిర్వహించిన కంటి పరీక్షల్లో లోపాలు గుర్తించిన 470 మంది విద్యార్థులకు కళ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాభివృద్ధి అధికారి గురువారావు మాట్లాడుతూ..... విద్యార్థులు కళ్లద్దాలను వినియోగించి కంటి ఆరోగ్యాన్ని



కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ కంటి ఇనిస్టూట్ వైద్యుడు సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, సీఎస్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పక ధరించాలి: ఎస్సై లింగారెడ్డి

నాంపల్లి, ఫిబ్రవరి, 25(ప్రజా జ్యోతి):ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని, హెల్మెట్ లేకుంటే బంకుల్లో పెట్రోల్ పోయవద్దని ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పక ధరించాలని నాంపల్లి ఎస్సై కే లింగారెడ్డి సూచించారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నందు వాహన దారులకు అవగాహన కల్పించారు. చిన్న చిన్న ప్రమాదాలకు గురై చనిపోతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు రక్షించుకోవచ్చుని, ద్విచక్ర వాహనదారులు ,తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల బారి నుంచి బయటపడచ్చుని అన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



# పరీక్షా కేంద్రాల వద్ద ఇంటర్మీడియట్ విద్యార్థుల సందడి



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ఉదయం నుంచే పరీక్షా కేంద్రాలకు చేరుకుని పరీక్షలు రాశారు. మోడల్ స్కూల్‌లో ఫస్ట్ ఇయర్ తెలుగు పరీక్షకు మొత్తం 201 మంది విద్యార్థులు నమోదు కాగా, 200 మంది హాజరయ్యారు. ఒక్క విద్యార్థి గైర్హాజరయ్యారని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మంచకుండ వెంకన్న తెలిపారు.
అలాగే ప్రభుత్వ కళాశాలలో మొత్తం 187 మంది విద్యార్థులు ఉండగా, 185 మంది హాజరయ్యారు. ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తులసి తెలిపారు. పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి, అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

చింతలపాలెం, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండల కేంద్రంలో బుధవారం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి, అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. మండల కేంద్రం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ పండితుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. స్వామి, అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు, యువత, గ్రామ ప్రజలు భారీగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామమంతా విద్యుత్ దీపాలంకరణలు, పూలతోరణాలతో అలంకరించగా మండల కేంద్రం సందడిగా మారింది. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదం అందించారు. గ్రామ ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా ఈ కార్యక్రమం నిలిచింది. సాయంత్రం నిర్వహించిన బోనాల



ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు సంప్రదాయ వేషధారణలో భారీ ఎత్తున పాల్గొని బోనాలు సమర్పిస్తూ భక్తి పరవశంలో ఊరేగింపును విజయవంతం చేశారు. డప్పులు, తాళాలు, డీజే మంగళ వాద్యాల నడుమ సాగిన ఊరేగింపు గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది.

# ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన ..ఆర్టికల్చర్ అధికారి స్రవంతి

**ఆలేరు ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో బీతి అంజిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని ఆర్టికల్చర్ అధికారి స్రవంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి తోటలో చేపట్టవలసిన సస్యరక్షణ కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. మామిడి దిగుబడి పెంచుటకు ఉపయోగించే ఫ్రూట్ కవర్ల వినియోగ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఆయిల్ ఫామ్ రైతులు మామిడి రైతులు పాల్గొనవలసిందిగా కోరారు.

# మృతుని కుటుంబానికి చేయూత



**నూతనకల్..ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు మూరగుండ్ల చిన్న వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం ఆత్మకూర్ ఎస్ మండలం పాత సూర్యాపేట గ్రామానికి చెందిన ఎర్ర పహాడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సామ సవేందర్ రెడ్డి మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వంశీ వరుణ్ నకిరేకంటి మహేష్ ఎల్లయ్య మూరగుండ్ల మహేష్ వెంకన్న వీరబోయిన నరేష్ జిల్లా రేణుక నరసమ్మ తదితరున్నారు.

# సీఎం కప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన పవన్‌కు ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల పూర్వ విద్యార్థి తప్పటి పవన్ ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన అండర్--17 సీఎం కప్ పోటీల్లో 10 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా బుధవారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ప్రార్థనా సభలో ప్రధానోపాధ్యాయుడు కిష్టయ్య, ఇంచార్జ్ ఉపాధ్యాయులు సిరికొండ నరసింహ విజేత పవన్‌ను అభినందించి ఘనంగా సన్మానించారు. ఆయన సాధించిన విజయంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పవన్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.




# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో పదవ తరగతి పరీక్షలపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, అసిస్టెంట్



డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ప్రధానోపాధ్యాయులకు ఉద్దేశించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సంవత్సరం జిల్లాలో 19,835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందుకు 106 రెగ్యులర్, 3 ప్రయివేట్ మొత్తం 109 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి సెంటర్‌లో సిబ్బంది నియామకం, స్పెషల్ స్క్వాడ్ ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, పరీక్షా కేంద్రాలలోకి అనుమతించరాదని, అన్ని పరీక్ష కేంద్రాలలో లైటింగ్, ఫ్యాన్లు, బెంచ్ లు ఏర్పాటు చేసుకోవాలని, విద్యార్థులకు తాగునీటి సదుపాయం, మూత్రశాలల సౌకర్యం కల్పించాలని, ప్రతి కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఉండాలన్నారు. ఎవరైనా ప్రైవేట్ పాఠశాలలు హాల్ టికెట్లు



ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే, సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా డీఈఓ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల రోజు పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని, సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం అమలు చేయనున్నట్లు చెప్పారు. తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులు కలిసి పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేయాలన్నారు. సీఎస్, డీవోలకు అందించిన మాన్యువల్ ప్రకారం విధులు నిర్వర్తించాలని అన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించడమే అందరి బాధ్యత అని కలెక్టర్ చెప్పారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**చింతలపాలెం, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం మండలం శోభనాద్రిగూడెం గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ అమెర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో రూ.5 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగుతాయని వెల్లడించారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సూరంశెట్టి ధనలక్ష్మి హనుమంతరావు, కన్నా హనుమంతరావు, కేతిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మేడిశెట్టి హనుమంతరావు, సూర్యంశెట్టి రామకృష్ణ, బొప్పిడి ఇన్నయ్య, కాటిబోయిన నాగమణి, తోట హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ బైక్ ఢీ... యువకుడు మృతి

చింతలపాలెం, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు మలుపు తిరుగుతున్న ట్రాక్టర్‌ను ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న భాను సాయి, కిరణ్ కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరికీ తలకు బలమైన గాయాలు తగిలినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో స్థానిక జువారి అంబులెన్స్ సహాయంతో వెంటనే జగ్గయ్యపేటకు తరలించారు. మార్గమధ్యంలో సాయి అనే యువకుడు మృతి చెందాడు. ఈ ఘటనపై చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

# నేడు కొబ్బరికాయల, మిఠాయి,విక్రయాల బహిరంగ వేలం



**నిడమానూరు,ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి లింగమంతుల స్వామి గుట్ట సన్నిధిలో ఫిబ్రవరి 26 న కొబ్బరికాయల విక్రయం బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ మాట్లాడుతూ మార్చి 7-10 తేదీలలో నిర్వహించే మాణిక్యాలదేవి - లింగమంతుల స్వామి (ఎర్రబెల్లి గుట్ట) జాతర జరుగనున్నది. ఈ జాతర సందర్భంగా కొబ్బరికాయలు విక్రయం, మిఠాయి విక్రయం, కొబ్బరి చిప్పలు సేకరణ, బొంగులు - పుట్నాలు విక్రయాల కొరకు వేలం నిర్వహిస్తున్నాము. ఆసక్తి కలిగిన వారు ఫిబ్రవరి 26 న నిర్వహించే ఎర్రబెల్లి గుట్ట వద్ద నిర్వహించే బహిరంగ వేలం పాల్గొన్నారని కోరుతున్నాము. అనంతరం ఆలయ గలింగమంతుల స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ మన్నెం వెంకన్న ఆధ్వర్యంలో వేలం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు .

# గ్రామాలలో విద్యుత్ సీట్ లైట్

**శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు**

మునుగోడు, ఫిబ్రవరి,25(, ప్రజా జ్యోతి)
మునుగోడు మండల పరిధిలోని . కిష్టాపురం గ్రామంలో విద్యుత్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలు శ్రీను. మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు. ,గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేశ. ,దేవాలయ చైర్మన్ మునుకుంట్ల మల్లయ్య. వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలి

**రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

నల్గొండ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): 2025-26 రబీ ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అయన తన చాంబర్లో 2025- 26 రబీ ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, రబి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. రబీ సీజన్‌లో ధాన్యం అంచనా ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగుల సమీకరణ, తూకం పరికరాలు, తేమ కొలిచే యంత్రాలు, మిల్లర్లతో సమన్వయం వంటి అంశాలలో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా ఇబ్బంది పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగులు, హమాలీలు, లారీలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. అవసరమైతే రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలని, రైతులకు సమీపంలోనే సౌకర్యాలు కల్పించాలని, తగినన్ని గన్నీ బ్యాగులు ముందుగానే నిల్వ చేయాలని, గన్నీ బ్యాగుల కొరత రాకుండా రాష్ట్ర స్థాయి నుంచి సరఫరా కోరడం, హమాలీల కొరత లేకుండా తగిన సంఖ్యలో కార్మికులను సిద్ధంగా ఉంచడం, ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను ముందుగానే గుర్తించి ఒప్పందాలు చేసుకోవడం ముందే పూర్తి చేయాలని చెప్పారు. తేమ శాతం ప్రమాణాలు పాటిస్తూ పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లు, టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం, అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పాడు కాకుండా చూడడం చేయాలన్నారు. పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశానికి హాజరైన నల్గొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం



అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రైస్ మిల్లర్ల తరపున 2025-26 రబీ సీజన్ ధాన్యం సేకరణను ప్రభుత్వానికి సహకరిస్తామని చెప్పారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశం, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రామ్ పతి నాయక్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి బిసిఓ పద్య నాయక్ లీగల్ మెట్రోలాజికల్ అధికారులు శ్రీనివాస్, ఆర్టీవో అధికారులు, పౌర సరఫరాల ఎన్ఫోర్స్మెంట్ డీటీలు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు శుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉంది ..జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పాఠశాల పరిశుభ్రతతో పాటు, విద్యార్థులు శుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, అనుముల మండలం కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల మరుగుదొడ్లు, తాగునీటి కొళాయిలు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. తాగునీటి కుళాయిల ద్వారా నీరు రాకపోవడం గమనించి ఎప్పుడు తాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. అంతేకాక నల్లాల ద్వారా ఏర్పడ్డ లీకేజీలను వెంటనే అరికట్టాలని చెప్పారు. పాఠశాల టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని,




ప్రతిరోజు మూడుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయించాలన్నారు. టాయిలెట్లలో చీకటి ఉందని అందువల్ల వెంటనే బల్బులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టాయ్ లెట్లతో లతోపాటు, పాఠశాల పరిశు భ్రంగా ఉంచాలని, విద్యార్థులకు విద్యతో పాటు, వ్యక్తిగత పరిశు భ్రతను బోధించాలని, పాఠశాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగతంగా



వారు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలకు వచ్చిన ఫర్నిచర్ ను తక్షణమే వినియోగంలో తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలో కూడా విద్యార్థులతో మాట్లాడి టాయిలెట్స్ ఉపయోగం, టాయిలెట్లు ఉపయోగించిన తర్వాత తప్పనిసరిగా నీటిని వాడాలని, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు దరిచేరవని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రెడ్ కో ద్వారా పైలెట్ పద్ధతిన అనుముల గ్రామానికి మంజూరైన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాట్లపై అడిగారు. రూఫ్ టాప్ సోలార్ సిస్టం మంజూరైన గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు గురించి అడిగారు. ఫోటోలు తీసుకున్నారా.....? మీ ఇంటిపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తున్న విషయం తెలుసా అని ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వెంట హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్, మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రఘు, ట్రాన్స్కో తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# నేడు కోదాడకు కేటీఆర్ రాక:

**లాకప్ డెత్ బాధితుడు రాజేష్ కుటుంబానికి పరామర్శ..**

**పార్టీ కార్యకర్తలతో కీలక భేటీ**

**కోదాడ రూరల్ , ఫిబ్రవరి 26. ప్రజా జ్యోతి :**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు నేడు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో పర్యటించనున్నారు. ఇటీవల పోలీసుల కస్టడీలో చిత్రహింసలకు గురై మరణించిన దళిత యువకుడు కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి, వారికి పార్టీ తరపున పూర్తి భరోసా కల్పించనున్నారు. షెడ్యూల్ ప్రకారం, కేటీఆర్ నేడు ఉదయం కోదాడ చేరుకుంటారు. తొలుత ఆయన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసానికి చేరుకుంటారు. అక్కడ నియోజకవర్గ ముఖ్య నేతలతో భేటీ అయిన అనంతరం, భారీ కాన్వాయ్‌తో కలిసి పట్టణంలోని కల్లుగట్ట బజార్‌లో ఉన్న కర్ల రాజేష్ నివాసానికి వెళ్తారు. పుత్రశోకంతో ఉన్న రాజేష్ తల్లి లలితను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుందని హామీ ఇవ్వనున్నారు.

**కార్యకర్తలకు దిశానిర్దేశం:**

బాధిత కుటుంబ పరామర్శ అనంతరం, తిరిగి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో కేటీఆర్ నేడు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాడాల్సిన అవసరం, పార్టీ బలోపేతం, మరియు భవిష్యత్తు



రాజకీయ కార్యాచరణపై ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యంగా దళితులపై జరుగుతున్న దాడులను ఎండగట్టడంలో పార్టీ శ్రేణులు ప్రజల పక్షాన నిలవాలని ఆయన పిలుపునివ్వనున్నారు. నవంబర్ 2025లో సీఎంఆర్ఎఫ్ నిధుల మళ్లింపు ఆరోపణలతో పోలీసులు రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల థర్డ్ డిగ్రీ కారణంగానే రాజేష్ తీవ్ర అస్వస్థతకు గురై గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని కుటుంబ సభ్యులు మరియు బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ ఇప్పటికే సీరియస్‌గా స్పందించి, పోలీసుల వైఫల్యాన్ని ఎత్తిచూపింది. బాధిత కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల భూమి, మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. కేటీఆర్ రాకను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడలో గులాబీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. కేటీఆర్ పర్యటనతో కోదాడ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

# నేటి బాల బాలికలు దేశ భవిష్యత్తు: డా.పెండెం కృష్ణ కుమార్..

నూతనకల్.. ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని పెదనెమిల ప్రాదమిక పాఠశాలలోనీ విద్యార్థులకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఫోర్ టైమ్స్, రచయిత,విభిన్న పాత్రభినయ కళాకారులు,పర్యావరణవేత్త, సోషల్ వర్కర్ పెండెం కృష్ణ కుమార్ జాతీయ నాయకుల చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మక వెలికి తీయాలంటే స్వాతంత్ర సమరయోధుల గురించి,సైంటిస్ట్ ల గురించి విజ్ఞానం అవసరమనీ, అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో అవసరమని,నేటి బాలలే రేపటి పౌరులనీ, ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఇష్టంతో విజ్ఞానాన్ని నేర్చుకోవాలనీ,దేశ భవిష్యత్తులో భాగస్వామ్యులై పెద్ద పదోన్నతులు పొంది ప్రజలకు సేవలు అందించే విధంగా ఉండాలని సూచించారు.

# పైలెట్ పద్ధతిన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు

## పైలెట్ పద్ధతిన ఎంపిక చేసిన గ్రామాలలో గృహ జ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు

## "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు పనులను మార్చి మొదటి వారంలోపు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లాలో పైలెట్ పద్ధతిన ఎంపిక చేసిన గ్రామాలలో గృహ జ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు పనులను మార్చి మొదటి వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, కనగల్ గ్రామంలో టి ఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో గృహజ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" పనులను పరిశీలించారు. కనగల్ మండలంలో,



కనగల్ గ్రామంలో 292 మంది గృహ జ్యోతి లబ్ధిదారులు ఉండగా, వీరికి రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు పైలట్ పద్ధతిన ఎంపిక చేయడం జరిగింది. అంతేకాక జిల్లాలోని అనుముల మండలం అనుముల, దేవరకొండ మండలం ముదిగొండ గ్రామాలలో సైతం పైలెట్ పద్ధతిన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 81 గ్రామాలలో ఈ పథకం అమలు చేయనుండగా, నల్గొండ జిల్లాలో మూడు గ్రామాలు ఇందుకు ఎంపిక కాబడ్డాయి. ఈ మూడు గ్రామాలలోని గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లపై రెండు కిలోవాట్ల "రూఫ్ టాప్ సోలార్ సిస్టం "ఏర్పాటు చేస్తారు. ముందుగా ఎంపిక చేసిన లబ్ధిదారుల గృహాలపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు ఉన్న అనుకూలతను అధికారులు సర్వే నిర్వహించి అనంతరం "రూఫ్ టాప్ సోలార్ సిస్టం "ఏర్పాటు చేయనున్నారు. రెండు ,మూడు రోజుల్లో పైన పేర్కొన్న మూడు గ్రామాలలో సర్వే పూర్తయిన వెంటనే" రూఫ్ టాప్ సోలార్ సిస్టం "ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటుండగా, కనగల్ గ్రామంలో ఇదివరకే 77 ఇళ్లపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసే పనులు మొదలయ్యాయి. "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు వల్ల గృహజ్యోతి లబ్ధిదారులకు సోలార్ ద్వారా విద్యుత్తు అందుతుంది. దీంతో వారు 200 లోపు యూనిట్ల విద్యుత్తును వినియోగించుకుని తక్కిన విద్యుత్తును గ్రిడ్ కు అనుసంధానం చేయడం జరుగుతుంది. రెండు



కిలోవాట్ల "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు ద్వారా సుమారు 240 యూనిట్ల వరకు విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది దీని ద్వారా ఇటు లబ్ధిదారులకు, అటు ప్రభుత్వానికి, రెండు వైపులా మేలు కలిగే ఈ పథకం పైలెట్ పద్ధతిన విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. మొదటి విడతన పైలెట్ పద్ధతిని చేపట్టిన "రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ "పనులను నల్గొండ జిల్లాలో త్వరితగతిన పూర్తి చేసే విషయమై జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా కనగల్, హాలియా మండలాలలో బుధవారం తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిక చేసిన గ్రామాలలోని గృహ జ్యోతి లబ్ధిదారుల గృహాలపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కనగల్ గ్రామంలో ఇప్పటివరకు 77 ఇళ్లపై పై" రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, తక్కిన ఇళ్లపై కూడా సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు అవకాశాలను పరిశీలించి నిర్దేశించిన సమయంలో సోలార్ సిస్టం యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని



అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పక్కనే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. లబ్ధిదారు నల్లబోతు వెంకటమ్మతో మాట్లాడుతూ ఇంతవరకు ఎంత ఖర్చు అయిందని .....? ఇంటి నిర్మాణం ఎప్పుడు మొదలుపెట్టారని.....? బిల్లులు వస్తున్నాయా.....? అని అడిగారు. మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులన్ని త్వరితగతిన పూర్తిచేయాలని, అలాగే బిల్లులు సైతం చెల్లిస్తున్నామని, ఎలాంటి అకౌంట్ సమస్యలు లేవని, శాంక్షన్ ఆర్డర్ తీసుకున్న తర్వాతే ఫోటో క్యాప్చర్ చేసుకొని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి తో మాట్లాడుతూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ నెలాఖరునాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. కనగల్ మండలంలో ఇప్పటివరకు కేవలం 47% మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం జరిగిందని, అందువలన రైతులందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని, మండలంలో నూటికి నూరు శాతం రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రీ కావాల్సిన అవసరం ఉందని అన్నారు.రైతులు ఎవరైనా ఇతర ప్రాంతాలలో ఉన్నట్లయితే వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చూడాల్సిందిగా సర్పంచ్ మురళీధర్ తో కోరారు. జిల్లా కలెక్టర్ వెంట రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్,ట్రాన్స్కో ఏఈ ఆర్ ఎన్. జె. కుమార్, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, సెక్రటరీ వీరబాబు, తదితరులు ఉన్నారు.

# 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఇందుకు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతను పొందాలన్నారు. బుధవారం ఆయన జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ హాస్టల్లలో ఉంటూ పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదీత్య భవన్లో ఏర్పాటుచేసిన ఓరియంటేషన్, కౌన్సిలింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎలా చదివామన్నది ముఖ్యం కాదని, పరీక్ష ఎంత బాగా రాశామన్నది ముఖ్యమని అన్నారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడవద్దని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ఏవైనా సందేహాలు తలెత్తితే టీచర్ల ద్వారా ముందే నివృత్తి చేసుకోవాలని, ప్రశ్నించినప్పుడే లాభం కలుగుతుందని, ఈ సూత్రాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత సంవత్సరం జిల్లాలో ఎస్ సి హాస్టల్లలో ఉంటూ పదవ తరగతి చదివిన



విద్యార్థుల ఉత్తీర్ణత 93% శాతం ఉండగా, ఈ సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి సబ్జెక్టు, ప్రతి లెసన్ బాగా చదవడమే కాకుండా, రివిజన్ చేయాలని ఇందుకు పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి జీవితానికి టర్నింగ్ పాయింట్ అని, భవిష్యత్తు మొత్తం దీనిపైనే ఆధారపడి ఉంటుందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు, ఉద్యోగాలు సాధించేందుకు, అలాగే బ్యాంకు ద్వారా పొందే రుణాలు పొందేందుకు పదవ తరగతి మార్కులను ప్రమాణికంగా తీసుకోవడం జరుగుతుందని, అందువల్ల బాగా చదివి మంచి మార్కులు పొందాలన్నారు. కాగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఈ సంవత్సరం జిల్లాలో 726 మంది హాజరవుతున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ తెలిపారు. ఎస్ సి సంక్షేమ హాస్టల్ల సంక్షేమ అధికారులు, ట్యూటర్స్ తదితరులు ఉన్నారు.



# ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాల కల్పనలో రాజీ పడవద్దు**

**ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి ఆదేశం**

నల్గొండ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి): బుధవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలు, తదితర అంశాలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, టాయిలెట్స్, తాగునీరు, క్లాక్ రూమ్, ప్రశ్న పత్రాలు, ఆన్సర్ షీట్ల డిపాజిట్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి వెంట తీసుకువచ్చిన పుస్తకాలు, మొబైల్ ఫోన్లు, వాచ్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులన్నింటిని భద్రపరచుకునేందుకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని పునరుద్ఘటించారు. అలాగే అన్ని పరీక్ష కేంద్రాలలో తాగునీటితోపాటు, విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్లో నుంచి క్వశ్చన్ పేపర్లను జాగ్రత్తగా బందోబస్తుతోపాటు తీసుకురావాలని, అలాగే ఆన్సర్ సీట్లు సైతం పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని చెప్పారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగడానికి వీలులేదని, అంతేకాక విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నారు. పరీక్షలకు సంబంధించి ఏవైనా





సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కాగా బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 18 వరకు జరగనున్నాయి. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలను నిర్వహించనుండగా, జిల్లా నుండి మొదటి, రెండవ సంవత్సరం జనరల్, ఒకేషనల్ కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. మొదటి రోజు పరీక్షకు జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కలుపుకొని 97% హాజరు నమోదయినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి తెలిపారు.

# విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు అందజేస్తున్న అశోక్ యాదవ్

**నూతనకల్..ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**

అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎర్రపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న 62 మంది విద్యార్థులకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్–శైలజ వివాహ దినోత్సవం సందర్భంగా బుధవారం ప్యాడ్లు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగ ఫౌండేషన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు గ్రామ ఉపసర్పంచ్ మంగళపల్లి సత్యనారాయణ మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ గ్రామస్తులు లింగాల రామచంద్రయ్య పసుల లింగయ్య వార్డు మెంబర్లు శ్రీనాథ్ పసుల యాదగిరి సుధాకర్ మొండి కత్తి ఎల్లయ్య జలగం గౌతం పరశు రాములు మధు విజయ్ మధుసూదన్ తదితరులున్నారు.




# పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

**గరిడేపల్లి,ఫిబ్రవరి 25,(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలంలో బుధవారం శాస్త్రవేత్తల బృందం,వ్యవసాయ అధికారులతో కలిసి వరి పొలాల ను పరిశీలించారు.ప్రస్తుతం వరి పంట పొట్టదశలో ఉందని ఈ దశలో వరి పంటకు వివిధ తెగుళ్లు ఆశించినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు.వరి పంటలకు సోకిన వివిధ రకాల తెగుళ్ల నివారణకు శాస్త్రవేత్తల బృందం రైతులకు పలు సూచనలను చేశారు.ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అగ్గి తెగులు,ఆకుమచ్చ తెగులు వృద్ధి చెందడానికి అనుకూలంగా ఉన్నాయన్నారు.అగ్గి తెగులు పూత దశకు చేరిన పంటల్లో విందుపై ఆశించినట్లయితే మెడ విరుపు తెగులుగా మారి దిగుబడి నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు. దీని దృష్టిలో పెట్టుకుని రైతులు అగ్గి తెగులు,మెడ విరుపు తెగులు, ఆకు మచ్చ తెగులు నివారణకు ట్రైసైకలాజోల్,మాన్కో జబ్ 2.5 గ్రాములు లేదా ఐసో ప్రోతయోలిన్ 1.5 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.నత్రజని ఎరువును మోతాదుకు మించి వేయకూడదన్నారు.వరిలో కాండం కుళ్ళు తెగులు ప్రధానంగా అధిక తేమ, నత్రజని ఎరువుల వాడకం వల్ల వస్తుందని రైతులకు వివరించారు. ఆకు తొడుగులపై నల్లటి మచ్చలు కాండం కుళ్ళు,పిలకలు విరిగిపడటం లాంటి లక్షణాలను కలిగి ఉంటే వీటి నివారణ కోసం ఎకరానికి 200 గ్రాముల కార్బండిజం,మంకోజెబ్ చల్లడం లేదా కార్బండిజం లీటర్ నీటిలో ఒక గ్రాము కలిపి పిచికారి చేయాలని తెలిపారు.పూత దశకు చేరిన పంటల్లో పొట్ట కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంటుందన్నారు.20 నుంచి 28 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉన్నప్పుడు దీని ఉధృతి అధికంగా ఉంటుందన్నారు